నమస్తే తెలంగాణ
సిద్దిపేట
13 | హైదరాబాద్, మంగళవారం 13 ఫిబ్రవరి 2024 | SIDDIPET

పెట్టుబడి అందక మక్క ఏసిన..

కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా ఇప్పట్లో అమలు చేసేలా లేదు. రైతు బంధు పెట్టుబడి సాయం అందక మక్క పంటేసుకున్న. రైతుబంధు వస్త దనుకుని కండ్లుకాయలు కాసేలా ఎదురుచూసిన. యాసంగి సీజన్ అయిపోవట్టే. కూరగాయలు సాగుచే సుకుని మంచిగా దిగుబడి సాధిద్దామ నుకున్న. నా ఆశలు ఆడియాలు అయ్యాయి. మూడెకరాలు పైగా ఉన్న రైతులకు రైతుబంధు ఇంకా పడలేదు. నాకు 4.36 ఎకరాల పొలం ఉంది. కేసీఆర్ ఉన్నప్పుడు టైమ్‌కు రైతు బంధు పైసలు పడేటివి.కాంగ్రెస్ సర్కారు వచ్చినంక రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు.

-కమటం సుధాకర్‌రెడ్డి, రైతు, గుమ్మిడిదల (సంగారెడ్డి జిల్లా)

రైతుబంధు డబ్బులు ఏస్తరో..లేదో..!

నాకు మూడెకరాల భూమి ఉంది. ఇప్పటి వరకు రైతుబంధు డబ్బులు పడలే. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యాసంగి సీజన్‌కు రైతు బంధు డబ్బులు ఏస్తదో.. లేదో.. అన్న అనుమానం ఉన్నది. రెండు నెలలైన నాకు రైతుబంధు డబ్బులు పడలే. కేసీ ఆర్ సర్కార్ మాత్రం రైతులకు ఎప్ప టికప్పుడే అకౌంట్లల్ల డబ్బులు వేసేది. రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎనకటి లెక్కనే మల్ల అప్పులు తెచ్చుడే అవుతుంది. గిట్లయితే రైతులకు మల్ల కష్టాలు మొదలైనట్లే.

-వేణుగోపాల్‌రెడ్డి, రైతు, లద్నూర్ (సిద్దిపేట జిల్లా)

రైతుబంధు రాకపాయే..

యాసంగిలో మూడు ఎకరాల్లోపు ఇచ్చి ఆపేసిన కాంగ్రెస్ సర్కారు

- **గత సీజన్‌లో ఈ సమయానికి డబ్బులు ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం**
- **అప్పు కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్న అన్నదాతలు**
- **కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న కర్షకులు**

కేసీఆర్ ప్రభుత్వం 11 విడతల్లో రూ. 8,771 కోట్లు జమ

రైతుబంధు ప్రారంభించినప్పటి నుంచి గత వానకాలం వరకు (11వ విడ త ల్లో) సిద్దిపేట జిల్లాలో 29,33,494 మంది రైతులకు రూ. 3,124.82 కోట్లు, మెదక్ జిల్లాలో 24,69,637మంది రైతులకు రూ.2,027.37 కోట్లు, సంగా రెడ్డి జిల్లాలో 31,95,960 మంది రైతులకు రూ. 3,619.54 కోట్లు, మొత్తం ఉమ్మడి మెదక్ జిల్లాలో 85,99,091 మంది రైతులకు రూ. 8,771.73 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జమ చేసింది.

సిద్దిపేట, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): యాసంగి సాగులో వరినాట్లు పడ్డాయి.. ఇతర పంటల సాగు పూర్తయింది. మరో నెలన్నర అయితే పంటలు చేతికి వస్తాయి.. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం ఇంకా వేస్తూనే ఉన్నది. గత కేసీఆర్ ప్రభుత్వంలో యాసంగి పంట పెట్టుబడి సంక్రాంతి పండుగలోపు రైతు లందరికీ (రైతుబంధు) వేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులకు ఇబ్బందులు తెచ్చింది. యాసంగిలో పంటల సాగు కోసం రైతుల చేతిలో డబ్బులు లేక.. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయం బ్యాంకులో జమచేయక.. రైతులు వడ్డీ వ్యాపారుల బాట పట్టారు. వ్యాపారుల వద్ద వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని యాసంగి పంటలు సాగు చేశారు. డిసెంబర్, జనవరి నెలలు పోయి ఫిబ్రవరిలో 12 రోజులు గడిచినా ఇంతవరకు రైతులంద రికీ పంట పెట్టుబడి సాయం రాలేదు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు మూడు ఎకరాల వరకు ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు పడింది. ఇదేమిటి ఎంత మందికి జిల్లాలో రైతుబంధు పడింది. ఆ వివ రాలు ఇవ్వండి అని వ్యవసాయ శాఖ అధికా రులను అడిగితే ఆ వివరాలు అడగవద్దు.. అని దాటవేస్తున్నారు. ఇదేంటి అని అడిగితే అది అంతే అని సమాధానం చెబుతున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఎకరాల వారీగా రైతు బంధు పదిహేను, నెల రోజుల్లో రైతులందరికీ ఇచ్చారు. ఏ రోజుకు ఆరోజు ఎంతమంది రైతు లకు వేశాం.. ఎన్ని ఎకరాలకు వేశాం.. ఎన్ని కోట్లు వేశాం అని పక్కాగా ప్రతిరోజూ సాయం త్రం వివరాలు తెలియజేశారు. కానీ ఈ ప్రభు త్వం వివరాలు ఇవ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రస్తుత యాసంగి సాగుకు సిద్దిపేట జిల్లాలో సుమారుగా 3,50,000 లక్షల మంది రైతులకు రూ. 323 కోట్లు అవసరం కాగా ఇప్పటి వరకు జిల్లాలో 2,45,782 మందికి రూ.153.35 కోట్లను జమచేసింది. మెదక్ జిల్లాలో 2,80,949 మంది రైతులకు రూ. 200.71 కోట్లు అవసరం కాగా 2,28,379 మంది రైతులకు రూ.115.25 కోట్లు జమ చేసింది. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3,62,143 మంది రైతులకు రూ. 375.12 కోట్లు అవసరం కాగా 2,83,376 మంది రైతులకు రూ.165.45 కోట్లు జమ చేసింది.

రైతులకు ఎదురుచూపులేనా?

కేసీఆర్ ప్రభుత్వంలో అడగకుండానే రైతు లకు అన్ని చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వంలో అన్నింటికి ఎదురుచూపులే కనిపిస్తు న్నాయి. కేసీఆర్ ప్రభుత్వం రెండు పంటలకు ఎకరాకు రూ. 10 వేలు ఇచ్చింది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 15 వేలు ఇస్తానని వాగ్దానం చేసి అధికా రంలోకి వచ్చిన తర్వాత రైతులకు మొండి చేయి చూపుతోంది. యాసంగి సాగుకు పంట పెట్టుబడి సాయాన్ని ఇంతవరకు పూర్తిగా రైతులకు అందలేదు.

అప్పులు జేయాల్సిందే..

నిజాంపేట గ్రామంలో నాకు 4 ఎకరాల 20 గుంటల వ్యవ సాయ భూమి ఉంది. అందులో పదేండ్ల సంది వరి సాగుచే స్తున్న. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఏనాడు పంట పెట్టుబడులకు ఇబ్బంది కాలేదు.నాకు రూ.22,500 రైతుబంధు పైసలు నా బ్యాంక్ అకౌంట్‌లోకి పడుతుండే.ఆ పైసలతో ఎరువులు,విత్త నాలు కొనగా మిగిలిన పైసలను నాటువేసిన కూలీలకు ఇస్తుంటి. కాంగ్రెస్ ప్రభుత్వం అచ్చి 2నెలలు కావస్తున్నా ఇప్పటికీ నాకు రైతుబంధు పైసలు జమకాలే. మళ్లా అప్పులు జేయాల్సి అస్తున్నది.

- దండు సిద్దిరాములు, రైతు, నిజాంపేట(మెదక్ జిల్లా)

రైతుబంధు సాయం వివరాలు..

(2018 మే నుంచి 2023 ఆగస్టు వరకు 11 విడతల్లో)

జిల్లాపేరు	రైతులు	రూ. కోట్లల్లో
సిద్దిపేట	29,33,494	3,124.82 కోట్లు
మెదక్	24,69,637	2,027.37 కోట్లు
సంగారెడ్డి	31,95,960	3,619.54 కోట్లు
మొత్తం	85,99,091	8,771.73 కోట్లు



నాకు పైసలు రాలేదు..

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడూ రైతు బంధు టైంకు వచ్చేది. కాంగ్రెస్ సర్కారు అచ్చినంక రైతులకు కష్టాలకు మొదల య్యాయి. నాకు 4.22 ఎకరాల భూమి ఉంది. ఇంతవరకు నాకు రైతుబంధు రాలేదు. కేసీఆర్ ఎన్నికలకు ముందు రైతుబంధు వేస్తామంటే వాళ్లు కాంగ్రెసోళ్లు అడుడ్డుకున్నరు. రెండు నెలలు గడిచినా పెట్టుబడి సహాయం లేదు. ఇట్లయితే మళ్లీ పాత రోజులు అస్తయి.

- బోయిని నర్సింహులు, రైతు, కొత్తూర్(డి), కోహీర్ మండలం (సంగారెడ్డి జిల్లా)

రైతుల కష్టాలను తీర్చాలి..

రైతులు పంటలు పండించేందుకు కరెక్టు టైమ్‌కు రైతుబంధు ఇయ్యాలి. నా పేరు మీద 5.8 ఎకరాల భూమి ఉంది. ఇంతకు ముందు ఏడాదికి రెండు సార్లు 26వేల రూపాయల రైతుబంధు టైమ్‌కు నాకు వచ్చేది. ఈసారి ఇంతవరకు రాలేదు. ఎన్నికలు అయిపోయి రెండు నెలలు అయి పాయే. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలి.

- ఉప్పరి నర్సింహులు, వెంకటాపూర్, కోహీర్ మండలం(సంగారెడ్డి జిల్లా)

ఇంకా రైతుబంధు రాలే

మాఊరు శివారులో నాకు 3.09 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. బీఆర్ఎస్ సర్కారులో రూ.16 వేల రైతుబంధు వచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇస్తది అనుకున్న. కానీ, ఇప్పటి వరకు రైతుబంధు ఇవ్వలే. రైతుబంధు సకాలంలో వస్తే వ్యవసాయ పనులకు ఉప యోగపడేవి. మాజీ సీఎం కేసీఆర్ రైతులను కంటికి రెప్పలాగా కాపాడుకున్నారు. సకాలంలో రైతుబంధు బ్యాంకు ఖాతాలో జమచేసి ఆదుకున్నాడు. బీఆర్ఎస్ హయాంలో రైతులు సంబురంగా వ్యవసాయ పనులు చేసుకున్నారు.పుట్లకొద్ది వరి ధాన్యం పండింది. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు రైతు లకు వ్యతిరేకంగా ఉంది.

-మ్యాకల శ్రీకాంత్, యువ రైతు, తిమ్మాయ్యపల్లి(సిద్దిపేట జిల్లా)

గీతం వర్సిటీ సదస్సులో మాట్లాడుతున్న శర్మ ద్రోణంరాజు

భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

- **అమెరికా నిపుణుడు శర్మ ద్రోణంరాజు**

పటాన్‌చెరు, ఫిబ్రవరి 12: భవిష్య ఇంధ నం హైడ్రోజన్ ఉండబోతున్నదని అమెరికా దేశం టెక్సాస్‌లోని హ్యూస్టన్ గ్లోబల్ ఎర్త్ అబ్జ ర్వేషన్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శర్మ ద్రోణంరాజు అన్నారు. 'భవిష్యత్ ఇంధనంగా హైడ్రోజన్' అనే అంశంపై సోమవారం పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం హైదరాబాద్ క్యాంపస్‌లో జరిగిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్బన్ ఉద్గారాలు లేని ఇంధ నంగా హైడ్రోజన్, ప్రత్యేకించి గోల్డ్ హైడ్రోజ న్‌ను వినియోగించే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పర్యావరణ పరిరక్షణలో ఇది కీలక భూమిక పోషించనున్నదని జోస్యం చెప్పారు. స్థిరమైన ఇంధన వనరుగా హైడ్రో జన్ వినియోగించుకోవచ్చన్నారు. 2050 నా టికి ముందు హైడ్రోజన్ హైడ్రోకార్బన్‌లను 50శాతం వరకు భర్తీ చేయగల సామర్థ్యాన్ని ఇది కలిగి ఉందని చెప్పారు. మెకానికల్ ఇంజి నీరింగ్ విభాగాధిపతి పి.శ్రీనివాస్, ప్రొఫెసర్ పి.ఈశ్వర్, ప్రొఫెసర్ ఎస్.ఫణికుమార్‌తో కలిసి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి అతిథులను సత్కరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచవటీ క్షేత్రానికి వసంత శోభ

సంగారెడ్డి జిల్లా రాఘవపూర్‌లోని సరస్వతీదేవి పంచవటీ క్షేత్రం

- **నేటినుంచి వసంత పంచమి ఉత్సవాలు**
- **అక్షరాభ్యాస పూజలకు అన్ని ఏర్పాట్లు**
- **తరలిరానున్న మూడు రాష్ట్రాల భక్తులు**

న్యాల్‌కల్, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో మరో బాసరగా విరాజిల్లుతున్న సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం రాఘవపూర్‌లోని సిద్ధి సరస్వతీదేవి పంచవటీ క్షేత్రం వసంత పంచమి ఉత్సవాలకు ముస్తాబైంది. క్షేత్ర పీఠా ధిపతి కాశీనాథ్‌బాబా ఆధ్వర్యంలో ఈనెల 14న సరస్వతీ అమ్మవారి జన్మదినాన్ని పుర స్కరించుకొని వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తారు. క్షేత్ర సమీపంలోని మంజీరా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేం దుకు ఏర్పాట్లు చేశారు. క్షేత్రంలోని సరస్వతీ అమ్మవారితో పాటు సాయిబాబా, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, సూర్యభ గవాన్, గంగామాతను భక్తులు దర్శించుకు నేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. చిన్నా రులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించేందుకు క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి కాశీనాథ్‌బాబా ఆధ్వ ర్యంలో ఊరేగింపుగా మంజీరానదికి వెళ్లి, నదిలో తెప్పను విడిచి గంగామాతకు మహా హారతి ఇస్తారు. తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారు. మహిళలు బోనాలు సమర్పిస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై సరస్వతీ అమ్మవారిని ఊరేగి స్తారు.15న క్షేత్రంలో సరస్వతీ అమ్మవారికి డోలారోహణం, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం, 16న రథసప్త మిని పురస్కరించుకొని క్షేత్రంలోని సూర్యభ గవాన్‌ను ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంలో ఊరేగిస్తారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, తాగునీరు, అన్నదానం, వాహనాల పార్కింగ్ తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశ్, హద్నూర్ ఎస్సై రామానాయుడు, పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు.

కుమారుడిని విక్రయించిన తండ్రిపై కేసు

గుమ్మడిదల, ఫిబ్రవరి12: లక్ష రూపాయ లకు కన్న కొడుకును విక్రయించిన మహా రాష్ట్ర వాసి ఆశిక్ తులసీరామ్ హట్వార్‌పై గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేశారు. గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ఆశిక్ తులసీరామ్ హట్వార్, మాధురి ఇకర్ దంపతులు దోమడుగులో నివసిస్తున్నారు. వీరికి రెండేండ్ల కుమారుడు నాక్ష్ ఉన్నారు. ఆశిక్ తులిసీరామ్ హట్వార్ తన రెండేండ్ల కుమారుడు నాక్ష్‌ను అల్లాదుర్గం, గడిపెద్దా పూర్ గ్రామాలకు చెందిన శేరివిఠల్, రాజే శ్వరి సహకారంతో నిజాంపేట మండలం లోని కల్వకుంట గ్రామానికి చెందిన ముస్తి స్వామి, కల్పనకు విక్రయించారు. ఈ దంప తులు ప్రస్తుతం దోమడుగులో నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలిసిన మాధురి ఇకర్ ఫిర్యాదుతో సోమవారం గుమ్మిడిదల పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. బాలల సంరక్షణ అధికారులు చిన్నారి నాక్ష్‌ను తల్లికి అప్పగించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మాట్లాడుతున్న మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

- **మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్**
- **ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవ పోటీలు**
- **వేదిక హైదరాబాద్‌లోని రవీంద్రభారతి**

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 12: విద్యా ర్థులకు పాఠశాల స్థాయి నుంచే విజ్ఞానశా స్త్రంపై అవగాహన కల్పించడంతో పాటు బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని మెదక్ జిల్లా విద్యాశాఖాధి కారి రాధాకిషన్ అన్నారు. ఈ నెల 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లాలోని పాఠశాలల్లో పాఠశాల, మండల, జిల్లా స్థాయిల్లో విజ్ఞాన శాస్త్ర పోటీలు నిర్వహిస్తున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠ శాలలో సోమవారం జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలకు డీఈవో రాధాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల్లోని నైపుణ్యాలు వెలు గులోకి వస్తాయన్నారు. జిల్లా స్థాయిలో నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతి విభాగంలో ముగ్గురు చొప్పున 12 మంది ఉత్తమ విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 28వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే సైన్స్ దినోత్సవ పోటీల్లో వీరంతా జిల్లా తరపున పాల్గొంటారన్నారు. కార్యక్ర మంలో మండల విద్యాధికారి నీలకంఠం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ, గైడ్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో అదనపు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇస్తున్న కౌన్సిలర్లు

అవిశ్వాసానికి నోటీసులు

సంగారెడ్డి, ఫిబ్రవరి 12: సంగారెడ్డి గ్రేడ్-1 మున్సిపాలిటీలో చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టేందుకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు నోటీసును అందజేశారు. సోమ వారం కలెక్టరేట్‌లో 24 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన నోటీసును అదనపు కలె క్టర్‌కు అందజేశారు. చైర్‌పర్సన్‌పై పెట్టిన అవి శ్వాస తీర్మానానికి 26 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కావాలని, లేదంటే తీర్మానం వీగిపోతుందని అదనపు కలెక్టర్ కౌన్సిలర్లకు సూచించారు. ఈ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ కౌన్సిలర్లే ప్రస్తుత బీఆర్ఎస్ చైర్‌పర్సన్‌ను దించేందుకు సిద్ధమయ్యారు. ఈ అవిశ్వాసానికి వైస్ చైర్మన్ లతా హాజరై నోటీసులో సంతకం చేశారు. అవి శ్వాస నోటీసులో సంతకాలు చేసిన వారిలో వైస్ చైర్మన్‌తో సహా 7వ వార్డు కౌన్సిలర్ బోయిని విజయలక్ష్మి, 16వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్(నాని), 19వ వార్డు కౌన్సి లర్ చాకలి స్వప్న, 25వ వార్డు కౌన్సిలర్ ఆంజుమ్, 37వ వార్డు కౌన్సిలర్ భగవంతుల పద్మ, 14వ వార్డు కౌన్సిలర్ అల్లూరి మణెమ్మ, 13వ వార్డు కౌన్సిలర్ లావణ్య, 3వ వార్డు కౌన్సిలర్ విష్ణువర్ధన్, 18వ వార్డు కౌన్సి లర్ అశ్విన్‌కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ షేక్ సాబేర్, 21వ వార్డు కౌన్సిలర్ మందు రాధాకృష్ణ, 29వ వార్డు కౌన్సిలర్ జయరాం పవన్,1వ వార్డు కౌన్సిలర్ కసిని రజిత, 30వ వార్డు కౌన్సిలర్ వెంకట్‌రాజు, 36వ వార్డు కౌన్సిలర్ మాధురి, 34వ వార్డు కౌన్సిలర్ సమి, 15వ వార్డు కౌన్సిలర్ దిడ్డి విజయలక్ష్మి, 35వ వార్డు కౌన్సిలర్ జీవీ వీణా, 8వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్, 9వ వార్డు కౌన్సిలర్ మంజీల, 10వ వార్డు కౌన్సిలర్ స్రవంతి, 32వ వార్డు కౌన్సిలర్ రామప్పలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. కలెక్టర్ ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసేందుకు తేదీని ఖరారు చేయగానే అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహిస్తా మని అదనపు కలెక్టర్ తెలిపారు.

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

తూప్రాన్, ఫిబ్రవరి 12: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసును సోమవారం మెదక్ కలెక్టర్ రాజర్షిషాకు కౌన్సిలర్లు అందజే శారు. తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్‌లో చైర్మన్‌తో కలిపి మొత్తం 16 మంది సభ్యులు ఉన్నారు. అవిశ్వాసం పెట్టేందుకు 11 మంది సభ్యులు అవసరం ఉండగా, పది మంది సభ్యులే ఉండటంతో కొద్దిరోజులుగా మిగిలిన ఒక్క సభ్యుడి కోసం తీవ్రంగా ప్రయత్నిం చారు. సోమవారం 2వ వార్డు కౌన్సిలర్ మామిడి వెంకటేశ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో పాటు అవిశ్వాసా నికి మద్దతు తెలిపాడు. దీంతో అవిశ్వాసానికి అవసరమైన 11 మంది సభ్యులు సరిపోవ డంతో సోమవారం సాయంత్రం కౌన్సిల్ సభ్యులంతా క్యాంప్‌నకు బయలుదేరారు.

కలెక్టర్‌కు నోటీసు అందజేస్తున్న కౌన్సిలర్లు

కొనసాగుతున్న బదిలీలు

- **డీఆర్డీవో, డీపీవో సహా పలువురు అధికారులకు స్థానచలనం**

సంగారెడ్డి, ఫిబ్రవరి 12 (నమస్తే తెలం గాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో అధికారుల బదిలీలు కొన సాగుతున్నాయి. ఒకే జిల్లాలో, ఒకే పదవిలో మూడేండ్లకుపైగా కొనసాగుతున్న అధికారు లను ప్రభుత్వం బదిలీ చేస్తున్న విషయం తెలి సిందే. ఇటీవల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సంగారెడ్డి జిల్లాలో కీలకశాఖల్లో పనిచేస్తున్న జిల్లా అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా లోని జడ్పీ సీఈవో, డీఆర్డీవో, డీపీవో సహా పలువురు అధికారులు బదిలీఅయ్యారు. వారి స్థానంలో కొత్త అధికారులకు పోస్టిం గ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవోగా ఉన్న ఎల్లయ్య మెదక్ జడ్పీ సీఈవోగా బదిలీ అయ్యారు. వికారాబాద్ జడ్పీ సీఈవోగా పని చేస్తున్న జానకిరెడ్డి సంగారెడ్డి జడ్పీ సీఈవోగా నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్‌రావు మెదక్ జిల్లా డీఆర్డీవోగా బదిలీఅయ్యారు. మహబూబ్‌నగర్ జడ్పీ సీఈవో ఎం.జ్యోతి సంగారెడ్డి జిల్లా డీఆర్డీవోగా నియామకమ య్యారు. సంగారెడ్డి జిల్లా అదనపు డీఆర్డీవో వామన్‌రావు కామారెడ్డి జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో సిద్దిపేట డిప్యూటీ సీఈవో బాలరాజు అదనపు పీడీగా నియమితుల య్యారు. సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికా రిగా సురేశ్‌మోహన్ రంగారెడ్డి జిల్లా డీపీవోగా బదిలీ అయ్యారు. మెదక్ డీపీవో సాయిబాబా సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా నియామకమయ్యారు. జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ డి.గాయత్రి నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అధి కారి నవీన్‌చంద్ర సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లాలో మరికొంత మంది జిల్లా అధికారులు బదిలీ కానున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది.

మెదక్ జిల్లాలో అధికారుల బదిలీలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 12: మెదక్ జడ్పీ సీఈవో వెంకట్ శైలేశ్ ప్రిన్సిపాల్ ఈటీసీ కేంద్రం రాజేంద్రనగర్‌కు, ఆయన స్థానంలో సంగారెడ్డి జడ్పీ సీఈవో ఎల్లయ్య మెదక్ జడ్పీ సీఈవోగా బదిలీ అయ్యారు. డీపీవో సాయిబాబా సంగారెడ్డి జిల్లాకు, డీఆర్ డీవో శ్రీనివాస్ వికారాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. డీపీవోగా యాదయ్య సూర్యాపేట నుంచి, డీఆర్డీవోగా శ్రీనివాస్‌రావు సంగారెడ్డి జిల్లా నుంచి మెదక్‌కు బదిలీపై వస్తున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అబ్దుల్ రజాక్ నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

కొమురవెల్లిలో రైల్వేస్టేషన్



కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ నిర్మించే ప్రదేశంలో చదును చేస్తున్న పనులు

- **నిర్మాణానికి ఈనెల 15న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిచే భూమిపూజ**
- **స్థలాన్ని ఎంపిక చేసి చదును చేయిస్తున్న రైల్వే అధికారులు**

చేర్యాల, ఫిబ్రవరి 12: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి భక్తులకు రైల్వేశాఖ తీపికబురు అందించింది.కొమురవె ల్లిలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించిన రైల్వేశాఖ.. ఇక స్టేషన్ నిర్మాణ పనులకు సిద్ధమైంది. ఈనెల 15న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రైల్వేస్టేషన్ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారని రైల్వేశాఖ అధికారులు విలేకరులకు తెలిపారు. ఇప్పటికే కొత్తపల్లి-మ నోహరాబాద్‌కు ఉదయం, సాయంత్రం వేళల్లో రైలు ప్రయాణిస్తున్నది. కానీ, కొముర వెల్లిలో మాత్రం రైల్వేస్టేషన్ లేకపోవడంతో మల్లన్న భక్తులకు అసౌకర్యంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఓ బీజేపీ మహిళా నేత ఒకరు కొద్దిరోజుల క్రితం కొమురవెల్లి మల్ల న్నను దర్శించుకున్నారు. ఆలయానికి రైల్వే లైన్ ఉండి స్టేషన్ లేకపోవడం ఏమిటని స్థాని కులను అడిగి తెలుసుకున్నారు. మల్లన్నను దర్శించుకోవడంతో తనకు మంచి జరిగిందని, రైల్వేబోర్డులో మెంబర్‌గా ఉన్న తాను ఇక్కడ రైల్వేస్టేషన్ ఏర్పాటుకు కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చి మంజూరు చేయించారని సమా చారం. కొమురవెల్లి మల్లన్న ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలోని కొమురవెల్లి స్వాగత తోరణం సమీపంలో కొమురవెల్లి ఆల యానికి వచ్చే రహదారి పక్కన రైల్వేస్టేషన్ నిర్మాణానికి ఆశాఖ అధికారులు ఇటీవల స్థలాన్ని ఎంపిక చేశారు. రైల్వేస్టేషన్ నిర్మాణ పనులకు భూమిపూజ నేపథ్యంలో రెండు రోజులుగా స్థలాన్ని చదును చేస్తున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి ఇక రైల్వేస్టేషన్ ఏర్పాటు కానుండడం దూరప్రాంత భక్తులకు సౌక ర్యంగా మారనున్నది.